# శ్రీసన్నిధానం

రామానుజార్య దివ్యాజ్ఞా వర్ధతాం । అభివర్ధతామ్।

ఏప్రిల్ 2022



# శ్రీసన్నిధానం

srisannidhanam.org

## ఇందులో


3. సంపాదకీయం

శాంతికి సమతా ర్యాలీ...

4. చైత్ర మాసం - ప్రత్యేకత

5. తెలుగు నేలపై సమతా ర్యాలీ

6. రామానుజ సుధామాధురి

ఉత్తారకం- కృపాసముద్రం

6. దిగివచ్చిన వైకుంఠం యాదాద్రి

8. పిబరే రామరసం

10. శుభాలను చేకూర్చే శుభకృత్

11. బాలవిజ్ఞానం - శాలివాహన శకం

12. శ్రీసన్నిధి పదకేళి



**సంపాదక మండలి**

వొద్దిపర్తి రామచంద్రమూర్తి చీఫ్ ఎడిటర్

సముద్రాల శారద వొపీనియన్ ఎడిటర్

డింగరి శ్రీనివాసమూర్తి మేనేజింగ్ ఎడిటర్

**గౌరవ సంపాదకులు**

శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్య కౌశిక

శ్రీమాన్ అమరవాది వెంకటనర్సింహా చార్యులు





## ముఖచిత్ర పరిచయం

కొత్త సంవత్సరం శతకోటి ఆశలు చిగురిస్తాయి. శ్రీశుభకృత్ నామ సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని శ్రీ సన్నిధానం సంకల్పం! శ్రీరామచంద్రుడు ధనుర్ధారియై సీతమ్మ తల్లితో నిలబడి ఉన్నాడంటే ఇకముందు మనకు కరోనా లాంటి ఈతి బాధలు రావని నమ్మకం. అంతేకాదు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే సత్తా ధైర్యం ఆ రామచంద్రుడు మనకు కలిగిస్తాడు. వసంత శోభ అలముకున్న శుభవేళ నిత్యనూతనం ప్రకృతి రమణీయత ఉట్టి పడేలా కోయిలలు కుహూ-కుహూ అని తన్మయత్వంలో గానంచేస్తుంటే ఆమాధుర్యం తనివితీరా గ్రోలాల్సిందే!

వేపపువ్వు, మామిడి కాయలు మాధుర్యం మనం షడ్రుచులతో జోడించి నప్పడు జీవన మాధుర్యం అర్థం పరమార్థం తెలుస్తుంది. తీపి, పులుపు, ఉప్పు, కారం, వగరు రుచులకోసం మనం బెల్లం, చింతపండు మిరియాలు, వేప పువ్వు, లవణం (ఉప్పు), మామిడి కాయను జోడించి షడ్రుచుల సమేళనంచేసి పెరుమాళ్లకు నివేదించి అన్నీ శుభాలు కలుగాలని వేడుకుని ఆ పదార్థాన్ని తనివితీరా సేవిస్తాం. ఇందులో అర్థం పరమార్థం దాగి ఉందనడానికి రామచంద్రుడే సాక్షి అంటూ శ్రీమాన్ డింగరి సంపత్ కుమార్ కుంచె నుంచి ఈ చిత్రం జాలు వారింది.


PUBLISHED BY : డింగరి శ్రీనివాసమూర్తి మేనేజింగ్ ఎడిటర్

చిరునామా: ఇ.నెం 10-2-225, విద్యానగర్ కరీంనగర్ ,తెలంగాణా - 505001 ఫోన్ : 0878 2933323; 9502583323;



నోట్:- సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు మీరూ మాతో కలిసినడువండి! అంతర్జాలంలో పబ్లిష్ చేసేవారు 'శ్రీసన్నిధానం సంచిక నుంచి సేకరణ' అని రాయడం మరువకండి!! కాపీ రైట్ చట్టానికి కట్టుబడి ఉందాం.

# సంపాదకీయం

## శాంతికి సమతా ర్యాలీ - సంఘటిత శక్తి జాగృతికి ఇది నాంది

ఊరువాడ కదిలింది భక్త జనం గుండె బాధతో రగిలింది. అనుక్షణం ఆచార్య ధ్యాసతో వారి సేవే పరమావధిగా తరించే భక్తుల మనసు గాయపడింది. ప్రచారం కోసం తమ పబ్బం కోసం తమ చానళ్ళ రేటింగ్‌ల కోసం, ఫేస్‌బుక్ వాట్సాప్‌లలో లైక్‌ల కోసం కొందరు చేస్తున్న ప్రయత్నాలని జరుగుతున్న పరిణామాలను చూస్తే సరిపెట్టుకునేలా లేదు. ఇది సంస్కృతి సంప్రదాయ మూలాలపై ఒక పథకం ప్రకారం జరుగుతున్న దాడి. ఒకరకంగా చెప్పాలంటే ఈ దాడి వెనక ఒక వ్యూహం ఉందని భావించాలి. ఆచార్య నిష్ఠతో అనుక్షణం దైవ ధ్యానంతో నడుచుకునే వారంతా ఆళ్వార్ బాటలో నడుస్తున్నవారిని రెచ్చగొడుతున్నారు. మనం సహనం సంయమనంతో నడుచుకుంటున్నాము. సహనాన్ని మనం ఎంతవరకు ప్రదర్శించాలి. ఎలా జవాబు చెప్పాలన్న ప్రశ్నకు సమాధానంగా భాగవత్ ధ్యానంతో పరిస్థితిని చక్కబెట్టుకోవచ్చు అనే ఆలోచన పెద్దలకు వచ్చింది. అలాగే వారి మనసు మార్చవచ్చు అన్న భావన కూడా. వెనువెంటనే భక్త జనం తమ స్పందన తెలియజేయడానికి ముందుకు వచ్చారు.

ఆధ్యాత్మికవేత్తలు ప్రవచనకర్తలపై తరచూ జరుగుతున్న దాడులను సున్నితంగా సమాధానం చెబుతూ తెలుగునేలపై ఊరువాడలలో ప్రదర్శనలు నిర్వహిస్తూ శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. అయితే ఇలాంటి ఆలోచన చేసిన వారు కొందరైతే, ఎలాంటి ఆలోచన లేకుండా గుండె చప్పుడు చెప్పడానికి ముందుకు వచ్చిన వారు కొందరు. స్వామి వారు అంటే ఎనలేని భక్తి భావం కల వారంతా కదిలారు. ఏకలవ్య శిష్యులు కూడా కదిలారు. దీని వెనుక సంఘాలు సంఘటితంగా కదల లేదు కేవలం ఆచార్య నిష్ఠకలవారు మాత్రమే ముందుకు వచ్చారు. అయ్యో మన శ్రీరామ చంద్రుడు లాంటి గుణగణాలుకల ఆచార్యులవారికి అపచారం జరిగితే వూరుకునేది లేదు అంటూ స్పందించారు. చక్కగా సమాధానం చెప్పారు.

మన ఆచార్యులు శ్రీశ్రీశ్రీ శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయరు స్వామివారు కూడా మీడియా వేదికగా సమధానం చెప్పారు. వారికి స్వామివారి సమాధానం నచ్చుతుందని చెప్పలేం ఇప్పుడు ఈ సమస్య ఇలా సద్దుమణగవచ్చు కానీ మళ్లీ మరో రకంగా నోళ్ళు తెరిచే వారి నోరు మూత పడేలా గట్టిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విభజించి పాలించాలనే ఇంగ్లీషు వారి తరహాలో మనను రెచ్చగొట్టే ప్రయత్నం జరుగుతున్నప్పుడు మనమంతా సంఘటితంగా ఉండాలి. కుహనా మేధావుల ఆట కట్టించాలి. ప్రవచనాలు చెబుతున్నప్పుడు పెద్దలు పలికిన అమృతవచనాలకు ముందు వెనక తొలగించి, ఏర్చి మార్చి విపరీతార్ధాలు వచ్చేలా అర్థాలు మారేలా చేస్తూ, మనలో మనకు మన వెంటనడిచే వారిని రెచ్చగొట్టే ప్రయత్నాలపట్ల మరింత జాగరూతతో మెలగాల్సిన అవసరం ఉంది. ఇలా సంయమనంతో సమాధానం చెబితే అన్నివేళలా సరిపోదు. భారత జాతి సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఎంత అయినా ఉంది. ఇక్కడ అ చిన్న పామును సైతం పెద్ద కర్రతో కొట్టాలన్న సామెతను గుర్తు తెచ్చుకోవాలి. ఎందుకంటే ఇప్పటివరకు జరిగిన జరుగుతున్న విషయాలను కూలం కషంగా వడబోసి వారి ఆటలు కట్టించాలి. జాతియావత్తు సమైక్యంగా ముందుకు నడవాల్సిన సమయం ఇది. జాగృతికి ఇది నాందికావాలి. ఆలస్యం చేస్తే సరిపోదు ఆలస్యం అమృతం విషం అన్న చందంగా ప్రత్యర్థులు ఈ అవకాశాన్ని తీసుకొని మరింతగా రెచ్చిపోయే అవకాశం ఉంది. వారు ఉపయోగిస్తున్న అస్త్రంలోని లొసుగులు కనిపెట్టగలిగిన వారు కూడా మనలో ఉన్నారు. అలాంటి వారు అంతా ముందుకు రావాలి. మనలో మనకు అభి ప్రాయభేదాలు. వచ్చేల్లా చేసి. రెచ్చగొడుతున్నారు. అలాంటి ప్రయత్నాలను తుదముట్టించాలి సుమారు 20 సంవత్సరాల క్రితం మాట్లాడిన మాటలను ఏర్చి, మార్చి రంగులు అద్దిన వారికి స్వామి వారి ఆశ్రమం ద్వారా చేస్తున్న సేవలు తెలిసి నాలుక కరుచుకున్నారు. ఆశ్రమంలో జరిగే ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు తెలిసి నిరుత్తరులవుతున్నారు. అశేష భక్తులకు స్వామివారిపై ఉండే విశ్వాసాన్ని చూసి వారు చేసే సమతా ర్యాలీలను చూసయినా ఇలాంటి వారు సర్దుకుంటారేమో చూద్దాం ! ...

**–చీఫ్ ఎడిటర్**

# చైత్ర మాసం ప్రత్యేకత

కాలస్వరూపుడైన పరంధాముడు పరిణామక్రమం అనే నేమిలు గల కాలచక్రాన్ని నిరంతరం పరిక్రమింప చేస్తాడు. సమస్త శాస్త్రాలు, వేద ధర్మానుసరణలు, కర్మాను భవసార జీవనగాథలు ఇందులో అంతర్భాగాలే! జ్ఞాన స్వరూపుడైన మానవునికి అడుగడుగున అనుసరణీయమైన అర్వాచీన మార్గాలను మన ప్రాచీన సంస్కృతి ఏర్పాటు చేసింది. కాలగమనాన్ని గ్రహగతులు, సూర్య చంద్ర గమనాలు ప్రకృతి వాతావరణాలు ప్రభావితం చేస్తాయి మానవుని జ్ఞాన పురోగతి ఎంతటిదంటే... వేద శాస్త్ర దృష్టితో వీటన్నింటినీ పరిశీలించి పరిగణించి జీవనగతిని సుగమం చేసుకోగల సామర్థ్యాన్ని పెంపొందించుకున్నాడు. ఆ ప్రయత్నంలోనే విశేష కారణాలు ఆధారం చేసుకుని పండుగలు పర్వదినాలు ఏర్పాటు చేయబడ్డాయి.

ఆయా పండగల ప్రాధాన్యాలను బట్టి సమన్వయిస్తూ, విధివిధానాలను కూడా ఏర్పాటు చేశారు. నక్షత్ర గ్రహ గమనాలనుబట్టి, వాతావరణ మార్పులనుబట్టి పురాణ పురుషుల జన్మ విశేషాలనుబట్టి జీవకోటిని విభవావతారుడై భగవంతుడు పరిరక్షించిన సందర్భావసరములనుబట్టి పండుగలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రతి పండుగను జరుపుకునే ఒక విధానం ఉన్నట్టే దానికి హేతుబద్ధత కూడా ఉంటుంది. అలాగే ప్రతి మాసానికి ఒక విశిష్టత ఉంటుంది. ఒక ప్రాంత సాంప్రదాయంలో కొన్ని భేదాలు ఉండవచ్చు. ప్రభవాది అరవై సంవత్సరాల ప్రారంభ మాసమైన చైత్ర మాసానికి కూడా గొప్ప ప్రత్యేకత ఉంది. అనేక సాంప్రదాయాల సమ్మిళితంగా ఉగాది పండుగతో ప్రారంభమయి శ్రీరామనవమి హనుమజ్జయంతి, మత్స్య జయంతి, వరాహ జయంతి ఈ విధంగా ఎన్నో విశేషమైన తిథులు నక్షత్రాలు ఈ మాసంలో కనిపిస్తాయి. శ్రీ వైష్ణవ సాంప్రదాయంగా నంబెరు మాళ్ తిర్నక్షత్రం, శెల్వ పిళ్ళై తిరునక్షత్రం చైత్రమాసంలో వస్తాయి. పెద్దల శ్రీ సూక్తుల ఆధారంగా చైత్ర మాస విశేషాలను తెలుసుకుందాం! సూర్య చంద్రాది నక్షత్ర గమనాల ఆధారంగానే సంవత్సరాది నిర్ణయింపబడింది అని పెద్దల మాట. చతుర్ముఖ బ్రహ్మ చేత సృష్టి ఆరంభించబడిన దినంగా చైత్ర శుద్ధ (పాడ్యమి) ప్రతిపత్ "యుగాది"గా ప్రారంభమైంది. 60 సంవత్సరాల చక్రభ్రమణంలో మొదటిరోజు ఉగాదిగా జరుపు కుంటున్నాము. చంద్రుడు చిత్తా నక్షత్రం లో ఉండే మాసంగా చైత్ర మాసాన్ని చెప్తారు. త్రేతా యుగంలో దివ్య అవతారమూర్తి శ్రీరామచంద్రుడు అవతరించిన మాసం చైత్రమాసం శ్రీరాముడు అరణ్యవాసం తరువాత తిరిగి అయోధ్యలో అడుగిడినరోజుగా ఉగాదిని చెప్తారు. వసంత నవరాత్రులు ప్రారంభంతో చైత్రమాసం మొదలవుతుంది. చైత్ర శుద్ధ విదియనాడు" అరుంధతీ వ్రతం" స్త్రీలు ఆచరిస్తారు. చైత్ర మాస విలక్షణత చక్రవర్తి మగనార్ గా స్తుతింపబడు శ్రీరామచంద్రమూర్తి యొక్క పవిత్ర కథా విశేషాల చేత సంపన్నమయింది." చైత్రః శ్రీమానయం మాసః పుణ్యః పుష్పిత కాననః" అనగా శ్రీ రామచంద్ర పట్టాభిషేకం అనగానే పుణ్యప్రదమైనదట చైత్రమాసం. ప్రకృతి తానే సంతోషంతో పులకరించి స్వయంగా పుష్పించి వసంతశోభను అలంకరించుకున్నదట! అంతేగాక శ్రీరామనవమి శ్రీరాముని జన్మదినంగా, వివాహ దినంగా, పట్టాభిషేక దినంగా ఇలా విశేష ఉత్సవాలు దేవాలయాల్లో జరుపబడతాయి. చైత్ర పూర్ణిమ రోజు హనుమజ్జయంతి జరుపుకుంటాము. పదహారు కళల నిండు చంద్రుడు సంవత్సరంలో 12 సార్లు వస్తాడు. అయితే చైత్ర పూర్ణిమ లో గొప్ప ప్రకాశం కలిగిన చిత్తా నక్షత్రంలో చంద్రుడు ఉంటాడు. ఆ రోజును చైత్రీ అని పిలుస్తారు. చైత్ర పూర్ణిమ రోజు చిత్రగుప్త వ్రతాన్ని జరుపుతారు. ఇలా ఎన్నో విశేషాలు చైత్ర పూర్ణిమకు ఉన్నాయి. చైత్ర శుక్ల పంచమి మత్స్యావతార ఆవిర్భావంగా కొన్ని స్మృతుల్లో చెప్పబడినట్లు పెద్దలమాట! కొందరు చైత్ర బహుళ పంచమిగా మత్స్య జయంతిని జరుపుకుంటారు. చైత్ర బహుళ త్రయోదశి వరాహ జయంతిని జరుపుతారు.

వరాహావతారం భగవంతుని మూడవ అవతారం భూమాదేవి మొరవిని అవతరించిన విష్ణుమూర్తి యజ్ఞ స్వరూపంతో నల్లని మబ్బు రంగులో వరాహరూపం దాల్చి ఆవిర్భవించి రక్షిస్తాడు. ప్రథమ అర్చామూర్తిగా స్తుతింపబడు రంగనాథ పెరుమాళ్ళ, ఉత్సవమూర్తులను నంబెరుమాళ్ అని కీర్తిస్తారు. విశేషమైన వైరముడి సేవను నిర్వహింప చేసే తిరునారాయణ పురం పెరుమాళ్ శల్వపిళ్ళై తిరునక్షత్రం నంబెరుమాళ్ తిరునక్షత్రం ఈమాసంలోనే వస్తాయి. ఈవిధంగా భగవంతుడు విభవావతారమూర్తియై, కాల స్వరూపుడై సమస్తాన్ని రక్షిస్తాడు. భగవత్సంబంధ విశేషము చేత ఈ చైత్రమాసాన్ని మనం తెలుసుకుందాం! ఈదివ్య చైత్రమాస సమయాన్ని మరింత విశేషంగా ఆనందంగా జరుపుకుందాం!

## అసత్య ప్రచారానికి నిరసనగా


# తెలుగు నేలపై సమతా ర్యాలీ

అపర రామానుజులుగా కీర్తింపబడుతున్న శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, అసత్యాలు ప్రచారం చేసినందుకు నిరసనగా తెలుగునేలపై వివిధ ప్రాంతాలలో భక్తజన బృందం సమతా ర్యాలీ నిర్వహించారు. శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణముతో సమతా శాంతి ర్యాలీ దిగ్విజయంగా జరిగింది. స్వాములు, వికాస తరంగిణి సభ్యులు, శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవా సమితి, శ్రీవైష్ణవ సేవా సంఘాలు, భక్త బృందం సంయుక్తంగా కదిలింది. కరీంనగర్‌లో సుమారు మూడుకిలోమీటర్లు సాగింది. అలాగే గోదావరి ఖనిలో, వరంగల్‌లో, నిజామాబాద్‌లో శ్రీవైష్ణవ సంఘాలు ర్యాలీలు నిర్వహించారు. హైదరాబాద్ చింతలకుంట నుంచి ఎల్బీనగర్ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానం వరకు, ఉప్పల్ తదితర ప్రాంతాలలో ర్యాలీలు జరిగాయి. ర్యాలీలో పాల్గొన్నవారు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం చేస్తూ ముందుకు సాగారు. ఇటీవల కొంతమంది అజ్ఞానంతో, అపరిపక్వతతో, ఈర్ష్యా అసూయాలతో, సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, అసత్యాలు ప్రచారం చేస్తూ, కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతినేలా మాట్లాడు తున్నారు. ఇటువంటి వారి అందరికీ సద్బుద్ధి కలగాలని, సత్యం తెలుసు కోవాలని శ్రీమన్నారాయణుడిని ప్రార్థన చేస్తూ శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణతో, జై శ్రీరామ్, జై హనుమాన్, జై శ్రీమన్నారాయణ, ధర్మో రక్షతి రక్షితః, స్వీయ ఆరాధన సర్వ ఆదరణ, మాధవ సేవగా సర్వ ప్రాణి సేవ వంటి నినాదాలతో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు .






# శ్రీరామానుజ సుధామాధురి



## ఉత్తారకం- కృపాసముద్రం

మానవ జీవన గతిలో లక్ష్యం, శాశ్వత గమ్యం గురించి మన భారతీయ తత్వం చాలా గొప్పగా చెప్తుంది. దీర్ఘ దృష్టి లేని లక్ష్యాలు సంకుచితమే అవుతాయి. అనగా దూరదృష్టి లేనప్పుడు మనం సాధించే ఫలం తాత్కాలికమే అవుతుంది. ఏది ఏమైనా ఇహ పర ఐశ్వర్య ప్రాప్తి ప్రతి చేతనుడూ పొందవలసినది, కోరుకునేది కూడా! అలా కృతకృత్యుడు కావాలంటే ఒక విధి ఆచరణ కావాలి. దాని యొక్క ఆవశ్యకత తెలియాలి. ఆ సాధనలో ఆసక్తి కలగాలి. ఇటువంటి అస్పష్టమైన క్లిష్ట మార్గాలన్నింటికీ ఒకే సమాధానం మన సంస్కృతిలో లభిస్తుంది. అదే "ఆచార్య ఆశ్రయణం" లేదా గురువును ఆశ్రయించటం. అంటే... ఆ శ్రీ సూక్తులను ఆకళించుకుని అనుసరించి వారి సిద్ధాంతాన్ని అవగాహన చేసుకోవడం. అందుకు మన సాంప్రదాయం లో రెండు ప్రధాన మార్గాలను మన పెద్దలు దృఢంగా నిర్మించి పెట్టారు. అవి 1)"ఎమ్బెరుమానార్ దర్శనం" అనే శ్రీ రామానుజ మార్గం! 2) "ఆచార్య సమాశ్రయణం" అనబడే చక్రాంకిత ఉపదేశ మార్గం. దాన్ని పంచ సంస్కారాలు అని కూడా అంటారు. ఈ రామానుజమార్గంలో ఎటు పయనించాలి, ఎలా వెళ్లాలి,ఏం చేయాలి అనే అనేక ప్రశ్నలకు తావు ఉండదు. ప్రశ్న ఉదయించక ముందే స్పష్టమైన సమాధానం కనిపిస్తుంది. ఆ విధంగా మనను ఉద్ధరించి చేతనులందరిని "ఉత్తారకం" చేయగలిగిన వారు శ్రీరామానుజాచార్యులు ఒక్కరే! అని మన పూర్వాచార్యులు పెద్దలు ధ్రువీకరించారు.

ఆచార్యత్వాన్ని మన పెద్దలు రెండు రకాలుగా చెప్తారు. 1) ఉత్తారకాచార్యత్వము, 2) ఉపకార కాచార్యత్వము. ఉత్తారకము అంటే తాముగా శిష్యులను తరింప చేయుట, ఉద్ధరించుట. అనగా పంచసంస్కారయుతంగా ఉపదేశించు వారిని ఉత్తారకాచార్యులు అంటారు. ఉపకారకులు అంటే తరింపచేయు ఆచార్యులతో సంబంధము కలిగించినవారు. మరియు భగవత్ సంబంధ ఉపదేశ సూక్తులను మనకు అనుగ్రహించువారు.

ఉత్తారకము చేయువారు అంటే ఉభయ ఐశ్వర్యములు ప్రసాదించువారు ఉదయ ఐశ్వర్యములు ప్రసాదించాలంటే ఉభయ విభూతి అధికారము ఉండవలసిందే! అట్టి ఉభయ విభూతి నాయకులు "ఉడయవర్లు". సర్వజగత్తుకు నియామకుడు, కర్త, భర్త, త్రాత, సంహర్త అయినా ఆ భగవంతుడు కూడా ఉత్తారకుడే! ఉత్తారకుడు అంటే మొదట స్వరూప జ్ఞానం కలిగించాలి. భగవద్ రామానుజా చార్యులు భగవత్ స్వరూప, ఆత్మస్వరూప, ప్రకృతి స్వరూపాన్ని తెలియపరిచారు. దారి మళ్ళించే వేద భాష్యాల నుండి కుదృష్టుల నుండి భగవత్స్వరూప జ్ఞానాన్ని రక్షించారు. శూన్య భావం నుండి కళ్యాణ గుణశీలునిగా పరమాత్మను దర్శింప చేశారు. వేదాంత గత భగవత్ తత్వాన్ని ప్రకాశింప చేశారు. కథా వైభవాల ద్వారా భగవంతునికి ఆచార్య స్థానీయులుగా నిలిచి జగదుద్ధారకులై జగద్గురువులు అయినారు. అందుకే ఎందరో జ్ఞానులు" గురురేవ పరబ్రహ్మ గురురేవ పరం ధనం గురురేవ పరా విద్యా గురురేవ పరాగతిః యస్మాత్తదుపదేష్టాసౌ తస్మాత్ గురుతరో గురుః" అని భావించి ఉత్తారకులైన జగదాచార్యులను ఆశ్రయించారు..

అవతారాత్ పూర్వం శ్రియఃపతిచే ఉభయ విభూతి నాయకత్వం పొందారు. యతిరాజుగా పెరియపెరుమాళ్ ఆజ్ఞతో ఉభయ విభూతి అధికారం స్వీకరించారు అని చరిత్ర వైభవం. పంచ నంబుల ద్వారా తాను పొందిన ఉపదేశ శ్రీ సూక్తులను, శ్రీ వైష్ణవశ్రీ వైభవాన్ని సమభావంతో అందరినీ ఉద్ధరించడానికి ఉపయోగించారు అందుకే వారు ఉత్తారకులయ్యారు. ప్రపన్నజన కూటస్థులయిన శ్రీ నమ్మాళ్వార్‌లు భగవంతునికి అత్యంత ప్రీతిపాత్రులు. వారికి ఉభయ విభూతి అధికారము ఉన్నది. అయినా వారు లీలా విభూతిలో తక్కువ కాలం వేంచేసి ఉన్నారు. నిత్య విరాగులై భక్తిరస పూర్ణులై వారు జీవించారు. ఉత్తారకాచార్యులు ఉద్భవిస్తారని, ముందే సంకల్పించారు. భవ్య రూపురేఖలతో భవిష్యత్ ఆచార్య మూర్తిని ఉల్లేఖింపచేశారు. అందువల్ల జగదాచార్యులే ఉత్తారకాచార్యులయినారు.

శ్రీ పెరియ వాచ్చాన్ పిళ్ళై పుత్రులు శ్రీ నాయనా రాచ్చాన్ పిళ్ళై వారు సకల లోకాన్ని ఉద్ధరించడానికి "చరమోపాయ నిర్ణయం"అనే గ్రంథాన్ని రచించి ఆచార్య తత్వ రహస్యాన్ని వెల్లడించారు. శ్రీ పెరియవాచ్చాన్‌పెళ్లై ద్రావిడ వేదాంత రహస్యాలకు వేల వ్యాఖ్యానాలు **(మిగతా 7వ పేజీలో)**

# దిగివచ్చిన వైకుంఠం యాదాద్రి



యాదాద్రిని చూద్దాం రారండి... నర్సింహస్వామిని సేవిద్దాం రారండి అంటూ భక్తజనం యాదగిరి గుట్టవైపు ప్రయాణం అవుతున్నారు. యాదాద్రికి వెళుతున్న వారు అద్భుతాన్ని సందర్శించే అవకాశం ఇన్నాళ్ళకు కలిగింది అనుకుంటున్నారు దర్శనాలకు అనుమతించిన తరువాత తొలిరోజు 25 వేలమంది భక్తులు సందర్శించినట్లు అంచనా

యాదాద్రిని సందర్శిన భక్తజనులు మనకోసం వైకుంఠం దిగివచ్చింది అన్న భావన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో గత చరిత్ర పుటలు తిరగేసినప్పుడు రాజులు, సంస్థానాధీశులు, పరమ భక్తులు ఆలయాలు నిర్మించారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా చక్కని శిల్పాలను చెక్కించారు. మళ్ళీ అలాంటి పూర్వవైభవం ఇన్నాళ్ళకు సాక్షాత్కరించింది అలయంలోకి అడుగు



పెట్టగానే స్వామి దర్శించాలన్న ఆతృత ! ఆతరువాత ఆలయం పరిసరాలను పూర్తిగా సందర్శించటానికి రోజంతా సరిపోదనే భావన !! సరికొత్త నిర్మాణాలు, చక్కని ఏర్పాట్లు. ఆ వైభోగం చూడాల్సిందే!! తరించాల్సిందే!!

# రామానుజ సుధామాధురి

**(6వ పేజీ తరువాయి)** అనుగ్రహించి "పెరియవాచ్చాన్" అని పేరుగాంచారు. అటువంటి తండ్రిగారిని ప్రార్థించి వారి అనుగ్రహంతో శ్రీ రామానుజాచార్య వైభవాన్ని తెలియజేసే చరమోపాయ నిష్ఠ అను రహస్యాన్ని మనకందించారు.

"అస్మదుత్తారకం వందే యతి రాజం జగద్గురుమ్
యత్ కృపా ప్రేరితః కుర్మి చరమోపాయ నిర్ణయం" అనగా అందరికీ ఉత్తారకాచార్యులైన జగద్గురువులు అయిన శ్రీభగవద్ రామానుజాచార్య కృపతో "చరమో పాయ నిర్ణయం " అని ఈ గ్రంథాన్ని రచిస్తూ నమస్కరిస్తున్నాను అని భావం. అనేక యదార్థ సన్నివేశాలతో జగదాచార్యులను ఉత్తారకాచార్యులుగా ఈ గ్రంథంలో నిరూపించారు.

స్వభావము చేత కూడా ఆచార్యులు రెండు రకాలు. 1) స్వానువృత్తి ప్రసన్నాచార్యత్వము, 2) కృపా మాత్ర ప్రసన్నాచార్యత్వము. భగవత్ సంబంధ రహస్యాలు ఎంతో ఉత్కృష్టమైనవి. అజ్ఞానంతో తెలిసి తెలియక సామాన్యులు అపకారం చేయకూడదు కనుక స్వీకరించే వారికి యోగ్యత ఉంటేనే ఉపదేశించే వారు. వాటిని పొందగోరిన వారికి ఆసక్తి దీక్ష ఉంటేనే ఉపదేశిస్తారు స్వానువృత్తి ప్రసన్నాచార్యులు. భగత్ సంబంధ విషయాలు అమూల్యమైనవి. అవి సంసార తాపోపశమనాలు కూడా! అట్టి విషయాలయందు అజ్ఞానం చేత అవగాహన రాహిత్యంతో నిరాసక్తులై ఉండవచ్చును. కనుక ఆచార్యులు తల్లివలె వాత్సల్య పూరితులై తమ ఉపదేశ శ్రీ సూక్తుల చేత వారిని తరింప చేస్తారు. వారిని కృపా మాత్ర ప్రసన్నా చార్యులు అంటారు.

శ్రీరామానుజాచార్యుల వలన వారి ముందున్న ఆచార్యులూ తరించారు. సమకాలికులనూతరింప చేశారు. భవిష్యత్తులోని వారి కోసం కూడా 74 పీఠాల ఆచార్య సింహాసనాధిపత్యాలు ఏర్పాటు చేశారు. వారందరిని కృపా మాత్ర ప్రసన్నార్యులుగా ఉండమని ఆదేశించారు. శ్రీ భగవద్ రామానుజాచార్యులు ఉత్తారకాచార్యులు, కృపాసముద్రులు.

# పిబరే రామరసం

**రామా అనే పలుకుతో తనువు పులకరిస్తుంది. తారక మంత్రమహిమ అలాంటిది. విశ్వామిత్ర మహర్షి రామచంద్ర ప్రభువును నిద్రలేపినటువంటి మొట్టమొదటి శ్లోకం "కౌసల్యా సుప్రజా రామ పూర్వాసంధ్యా ప్రవర్తతే..." అన్ని శ్రీవైష్ణవ ఆలయాలలో సుప్రభాత శ్లోకంగా మారింది. అలాంటి రామచంద్రప్రభువుకు అమ్మగారు తోడై "సీతారాముల పవిత్ర తలంపుతో ప్రకృతి వసంతశోభతో పులకిస్తుంది. వసంత నవరాత్రులు దేవాలయాల్లో సీతారామచంద్రుల ఆరాధనతో పరిపూర్ణత్వాన్ని పొందుతాయి. ఉగాది పర్వదినం నుండి శ్రీరామనవమిదాకా "పిబరే రామరసం" అని ఆ రామరసం మాధుర్యాన్ని గ్రోలుతాము.**

**అదిగో భద్రాద్రి అన్నవారే... తెలంగాణాలో మరో భద్రాద్రి ఇల్లెంతకుంట అన్నారు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఒంటిమిట్ట కూడా ప్రసిద్ధ క్షేత్రం. రాములవారు నడయాడిన ప్రదేశాలన్నీ దివ్యక్షేత్రాలయ్యాయి. అయోధ్య నుంచి రామసేతు ప్రారంభమైన ధనుష్కోటి వరకూ ఎన్నో రామక్షేత్రాలు. అయితే కల్యాణమహోత్సవాలు ఉగాది తరువాత నిర్వహించేది మనతెలుగునేలపైనే... ముఖ్యంగా కరోనా ప్రభావం నుంచి గటెక్కాక మూడేళ్లకు మళ్లీ మన రామయ్యకు, సీతమ్మకు భక్తజనం మధ్య కళ్యాణం**

శ్రీరాముని దివ్యపాదం ఆసేతు హిమాచల పర్యంతం పవిత్ర భారతీ మృత్తికను స్పృషించింది. భగవంతునికి దేవతలకు అలౌకిక దివ్య శక్తులు ఉంటాయేమో! శ్రీరామచంద్రునికి ఉన్నది ఏమాయలూ భ్రమలు దరిచేరని మానవశక్తి!. అది లోకోపకారికమై మానవజాతికి ఆదర్శంగా నిలిచింది. అడుగడుగునా ఆనాటి శ్రీరామ చరిత్రకు గుర్తుగా ఎన్నో పుణ్యక్షేత్రాలు వెలిశాయి. శ్రీ రామాయణకథ ఎలా ఉన్నా భక్తుల హృదయాలు దోచిన రామ కథ విశేషాలతో స్థలకథనాలతో ఎన్నో దేవాలయాలు వెలిశాయి. శ్రీరామకథ వైభవంతో వెలసిన శివాలయాల్లో కూడా సీతారామలక్ష్మణులు ఆరాధనలు అందుకుంటున్నారు. అంటే శ్రీరాముడు మావాడు మాదేవుడని అందరూ ఆరాధిస్తారు. విభవ అవతార మూర్తుల్లో ఒక్క శ్రీరామచంద్రునికే పరివార వైభవం ఉంటుంది. కుటుంబ సంబంధాల ఆదర్శం కనిపిస్తుంది. భాగవతోత్తముల ఆచార్యులపై భక్తి కనిపిస్తుంది. ప్రకృతి సంబంధ ఆరాధనా జీవ వైవిధ్యం కనిపిస్తుంది. సర్వ సమానతగల స్నేహశీలత కనిపిస్తుంది. సీతా పిరాట్టితో జంటగా పవిత్ర వివాహ సంబంధం కనిపిస్తుంది. సంస్కృతి సాంప్రదాయ కాంతి శోభిస్తుంది. అందుకే శ్రీ రామగుణానుభవం, నామకీర్తనం, కథాశ్రవణం, ప్రియదర్శనం, సకల శుభప్రదం అని పెద్దలు చెబుతారు. చైత్ర మాస ప్రారంభం పర్వదినాలు అత్యంత విశేషమైనవి. సీతారాముల పవిత్ర తలంపుతో ప్రకృతి వసంతశోభతో పులకిస్తుంది వసంత నవరాత్రులు దేవాలయాల్లో సీతారామచంద్రుల ఆరాధనతో పరిపూర్ణత్వాన్ని పొందుతాయి. ఉగాది పర్వదినం నుండి "పిబరే రామరసం"



అని ఆ రామరసం మాధుర్యాన్ని గ్రోలుతాము. శ్రీరామనవమి, సీతారామ కళ్యాణం శ్రీరామ పట్టాభిషేకం మొదలగు ప్రత్యేక ఆరాధనలు పచ్చని తోరణాలు, వసంత శోభలు వెల్లివిరుస్తాయి. ఆసేతు హిమాచల పర్యంతం భారతీయులంతా ఆనందాన్ని పంచుకునే పండుగ శ్రీరామనవమి మాత్రమే! ఎందుకంటే శ్రీరాముని గుణ విశేషాలు అంత గొప్పవి! రాముడు అంతటి కళ్యాణ గుణాభి రాముడు కనుకనే ఆదికవి వాల్మీకి తపస్స్వాధ్యాయనిరతుడై, తప స్సంపన్నుడై శ్రీ రామాయణ కథా వైభవాన్ని సాహితీ మాధురీతో వెల్లడించాడు. శ్రీ నారద మహర్షి ఆజ్ఞగా శ్రీ రాముని కళ్యాణ గుణాలను ముందుగానే వెలువరించాడు.

# పిబరే రామరసం

అవి: "కోన్వస్మిన్ సాంప్రతం లోకే గుణవాన్ కశ్చవీర్యవాన్ । ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్యవాక్యో దృఢ వ్రతః॥ చారిత్రేణ చ కో యుక్తః సర్వభూతేషు కోహితః। విద్వాన్ కః కస్సమర్థశ్చ కశ్చైక ప్రియదర్శనః॥ ఆత్మవాన్ కో జిత క్రోధః ద్యుతిమాన్ కో అనసూయకః। కస్య బిభ్యతి దేవాశ్చ జాతరోషస్య సంయుగే॥". "షోడష కళానిధికి షోడశోపచారములు" అని అన్నమయ్య స్తుతించినట్లు 16 దివ్య కళ్యాణ గుణాలు కలవాడని శ్రీ రామ చరిత్ర రచించడానికి సంకల్పించారు శ్రీవాల్మీకి మహర్షి శ్రీనారదులనే ఆచార్యుల పురస్సరంగా రచన ప్రారంభించారు. రామునికి ఉన్న గుణశీలములు మానవులకు ఉండే సందర్భాన్ని బట్టి మారే గుణాలు కావు. అన్ని సందర్భాలలో అందరి గురించి సమదృష్టి గల వాడై, సహజ వర్తనుడై శ్రీరాముడు పురుషోత్తముడు అయినాడు.

**"తుల్య శీల వయోవృత్తాం తుల్యాభిజన లక్షణాం**
**రాఘవోర్హతి వైదేహీం తం చేయ మసితేక్షణాం"**


అనగా గుణ, వయో, ప్రవృత్తి, జన్మ విశేషాలతో సమాన లక్షణాలు గల సీతారాములు ఒకరికొకరు తగిన వారై లోకోత్తర మైథునం అయినారు. శ్రీరామ గుణశీలాల వైభవాన్ని తెలుసుకుందాం! **గుణవాన్:** శ్రీరాముని సౌశీల్యం రామాయణంలో అన్ని సందర్భాల్లో ద్యోతకమవుతుంది హెచ్చుతగ్గులు లేక అందరితో స్నేహం చేశాడు. ముఖ్యంగా పల్లె వాడైన గుహుడు, వానరరాజు సుగ్రీవుడు, రాక్షసరాజు విభీషణుడు, ఆయన స్నేహితులు వానరులను ఆదరించాడు. అహల్య శబరి వంటి స్త్రీలను తరింపచేశాడు. **వీర్యవాన్:-** ఎదురులేని పరాక్రమవంతుడై దుష్ట రాక్షస సంహారం చేశాడు. తన బల పరాక్రమాలను ఆశ్రిత రక్షణకై వినియోగించిన మహావీరుడు శ్రీరామచంద్రుడు. **ధర్మజ్ఞః :** "రామో విగ్రహవాన్ ధర్మః" అని ప్రసిద్ధము. సకల ధర్మాలు నెరిగినవాడు శ్రీరామచంద్రుడు. పుత్రునిగా, భర్తగా, శత్రువుగా, మిత్రునిగా, సోదరునిగా, గురువుగా, నాయకునిగా ఆయా సందర్భాలలో సర్వధర్మాలను ఎరిగి ప్రవర్తించి ఆదర్శపురుషుడైనాడు. **కృతజ్ఞః :** "కృతం జానాతీతి కృతజ్ఞః" పొందిన ఉపకారం మరవని వాడు. వారికి ఎన్నటికీ అపకారం తలపెట్టని వాడు. సీతమ్మ జాడ తెలిపిన వారందరినీ తరింప చేసాడు. **సత్యవాక్యః :** సత్యవాక్య పరిపాలకుడు అంటే శ్రీ రామాయణం లోని అనేక సందర్భాల్లో సత్యవాక్ పరిపాలనకుడై ప్రవర్తించిన ఆ సుగుణాన్ని పెద్దలు శ్లాఘిస్తారు. "రామో ద్విర్నాభి భాష్యతే" రెండో రకంగా మాట్లాడడు. శ్రీరామునిది ఒకే మాట! **దృఢవ్రతః** : "దదామ్యేతత్ వ్రతం మమ" అని ఆశ్రిత రక్షణ తన దృఢ వ్రతమని తెలిపాడు. తాను పట్టిన దీక్షను అధిగమించడు. పితృవాక్య పరిపాలన, ఆశ్రిత రక్షణ, సత్యవాక్ పరిపాలనా, ఏకపత్నీ వ్రతం మొదలగు విషయాలలో దృఢ వ్రతుడు. శ్రీ రామునిది ఒకేమాట! ఒకేభార్య! ఒకే బాణం!

**సుచరిత్రః :** మంచి నడవడితో, సకలోపకారముతో సుచరిత్రుడు శ్రీరామచంద్రుడు. అందుకే వాల్మీకి మహర్షి శ్రీ రామాయణం రచించ పూనుకున్నాడు.

**సర్వభూతహితః :** ఖగ, నర, వానరాది భేద రహితంగా సకల భూతముల హితమును కోరువాడు శ్రీరామచంద్రుడు. **విద్వాన్:** సర్వజ్ఞః సర్వ విత్ అన్నట్లు సకల వేద శాస్త్రముల ధర్మములు, అస్త్ర శస్త్ర పరిజ్ఞానం ప్రజా పాలన నైపుణ్యము కలవాడు శ్రీరామచంద్రుడు హనుమంతుని ప్రథమ సమాగమం లోనే ఆయన వైదుశ్యాన్ని గుర్తించిన విద్వాంసుడు శ్రీరామచంద్రుడు. **సమర్థః :** శ్రీరాముడు సమర్థుడు కనుకనే రాజ్య పాలనలో, ఆశ్రిత రక్షణలో, యుద్ధభూమిలో, కర్తవ్య పాలనలో సాటిలేని కీర్తి వహించాడు. ఏక **ప్రియదర్శనః:** "రామస్య ప్రియదర్శనం" అని శ్రీరాముని దివ్యమంగళ స్వరూపం దర్శనం శుభప్రదం అని పెద్దలు చెప్తారు. సాత్విక గుణం శోభితుడైన అభిరాముడయిన శ్రీరామచంద్రుని చూడగానే ఋషులు, బంధువులు, దశరథుడు, సీతాదేవి, భక్తులు ఇలా ప్రతిఒక్కరు హృదయంపొంగి మంగళాశాసనం పాడేవారట! పుంసాం మోహన రూపాయ అని శ్రీరాముని అపురూప లావణ్యం శ్రీరామాయణం లో కీర్తించబడింది. **ఆత్మవాన్ :** మంచి మనసు కలవాడు శ్రీరామచంద్రుడు రాజ్య భోగాలను అరణ్యావాసాన్ని అన్నింటినీ సమానంగా భావించిన స్థితప్రజ్ఞుడు. **జితక్రోధః:** ప్రతి మానవుడు అనుసరించదగ్గ సుగుణం క్రోధాన్ని జయించడం. కైక వృత్తాంతం మొదలగు క్రోధం రాదగిన స్థితిలో కూడా మార్దవ భావంతో జిత క్రోధుడై ఆదర్శ పురుషుడైనాడు. **ద్యుతిమాన్:** సకలవిద్యా పారంగతుడు సుందర స్వరూపుడై కళ్యాణ గుణ రాముని తేజస్సు చంద్రునివలె చల్లనిది. సూర్యుని వలె తీక్షణమైనది, ప్రీతికరమైనది. **అనసూయకః:** అసూయా రహితుడైన శ్రీరామచంద్రుడు గొప్ప చక్రవర్తి అయిఉండి కూడా అడవులకు వెళ్ళిన సందర్భాల్లో సుగ్రీవ వాదులు రాజభోగాలు అనుభవిస్తూ తన కార్యానికి ఆలస్యం కలిగించినా అసూయ పడలేదు. **దేవతలందు జాతరోషుడు:** జిత క్రోధుడు అయిన శ్రీరాముడు లోకక్షేమం కొరకు కార్యాటంకం కలిగినప్పుడు దేవతలపై కూడా కోపించాడట! దేవతలు భయంతో అడ్డు తొలిగారట! ఒకానొక సమయంలో సముద్రంతో యుద్ధం చేయడానికి సిద్ధమయ్యాడు. లోకరక్షణకై లోకానికి ఆదర్శపురుషుడుగా అవతరించిన శ్రీరామచంద్రుడు భగవంతుని సంపూర్ణ అవతారము. సీతాసమేతుడై సకలపరివారపరివృతుడైన శ్రీరామచంద్రుణ్ణి అన్ని పుణ్యక్షేత్రాల్లోను ఆరాధిద్దాం.



# శుభాలను చేకూర్చే శుభకృత్



కొత్త సంవత్సరంలో కోటి సంగతులు ముందుగా పాఠకులకు శ్రీశుభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు. అన్నీ మనమంచికే ముందుగా షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి ఆస్వాదించినట్టే ఆదాయాన్ని - వ్యయాన్ని, రాజ్యపూజ్యాన్ని అవమానాన్ని సంవత్సరంలో వడ్డించిన విధంగా స్వీకరించాల్సిందే. ఇక కోటి సంగతుల మాటంటారా ఇదిగో ఇది శ్రీసన్నిధానం అందిస్తున్న శుభసూచక మాల. అందుకే పాఠకులు అందరికీ సర్వశుభాలు కలుగాలని, వారు కన్న కలలు నెరవేరాలని శ్రీసన్నిధానం కాంక్షిస్తోంది. ఆవిషయాన్నే పెరుమాళ్ల ముందు నివేదిస్తోంది.

**-ఎడిటర్**

స్వస్తిశ్రీ శ్రీశుభకృత్ నామ సంవత్సరం శుభాలను చేకూర్చాలని పరమాత్మను ప్రార్థన చేస్తూ, రాజు శని కావడంవల్ల ప్రజలకు మంచే జరుగుతుంది. పేదలకు ప్రయోజనం కలిగే ఆఫర్లు వస్తుంటాయి. దేశ ఆర్థిక పరిస్థితి కొంత వెనుకబడుతుంది. ఈ సంవత్సరం మంత్రి గురువు కావడంవల్ల మన భారతదేశ ప్రతిష్ట పెంపొందుతుంది. ప్రాచీన అలవాట్లు మంచివని నమ్ముతూ మంచి వైపు ప్రయాణం జరుగుతుంది.

ప్రజలు భక్తి భావనతో పూజా కార్యక్రమాలు, యజ్ఞ యాగాదులు చేయటానికి ముందుకు వస్తారు. బంగారం ధరలు పెరుగుతాయి. ధాన్యాధిపతి శుక్రుడు కావటంతో ధాన్యం మంచి ధరలు వస్తాయి. ధరలు పెరుగుతాయి. రైతులకు వ్యవసాయ ఖర్చులు పెరుగుతాయి. మేఘాధిపతి బుధుడు అయినందువల్ల సమయానికి వర్షాలు వుంటాయి. ఈ సంవత్సరము గాలితో కూడిన వర్షాలు, తుపానుచే నష్టం కలుగును.

**మకర సంక్రాంతి నిర్ణయం:**

ఈ సంవత్సరము 14-01-2023 పుష్య బ॥ సప్తమి శనివారం

**శుక్రమౌఢ్యమి:**

17-9-2022 నుండి 02-12-2022

**గ్రహణ నిర్ణయం: సంపూర్ణ సూర్య గ్రహణం**

25-10-2022 మంగళవారం స్వాతి నక్షత్రము మీన లగ్నం, సా 4-59 స్పర్శ కాలము, మోక్ష కాలము 6-28, ఆద్యంత పుణ్యకాలము 0-34, స్వాతి నక్షత్రము, తులారాశి వారు చూడరాదు.

**పాక్షిక సూర్య గ్రహణం:**

8-11-2022 భరణీ నక్షత్రము, కుంభలగ్నం పగలు 2-42 స్పర్శ కాలము, మోక్ష కాలము, రా 6-22 నుండి రా 3-40 ఆద్యంత పుణ్యకాలము.

**ముఖ్య పండుగలు:**

14-05-2022 నృసింహ జయంతి,
20-8-2022 శ్రీ కృష్ణ జన్మాష్టమి,
04-10-22 దసర

| రాశి | ఆదాయం | వ్యయం | రాజపూజ్యం | రాజావమానం |
|---|---|---|---|---|
| మేషం | 14 | 14 | 3 | 6 |
| వృషభం | 8 | 8 | 6 | 6 |
| మిథునం | 11 | 5 | 2 | 2 |
| కర్కాటకం | 5 | 5 | 5 | 2 |
| సింహం | 8 | 14 | 1 | 5 |
| కన్యా | 11 | 5 | 4 | 5 |
| తుల | 8 | 8 | 7 | 1 |
| వృశ్చికం | 14 | 14 | 3 | 1 |
| ధనస్సు | 2 | 8 | 6 | 1 |
| మకరం | 5 | 2 | 2 | 4 |
| కుంభం | 5 | 2 | 5 | 4 |
| మీనం | 2 | 8 | 1 | 7 |

# శాలివాహన శకం

గొప్పవారై లోకాన్ని ఉద్ధరించిన మహాపురుషులను యుగపురుషులు అంటారు. వారు జన్మించి జీవించిన కాలం నుండి వారి పేరుమీద కాలాన్ని శకంగా వ్యవహరిస్తారు. అటువంటిదే శాలివాహన శకం కూడా. దీని గురించి ఆయా ప్రాంతాల్లో అనేక కథలు మౌఖికంగా చెప్పబడుతూ ఉంటాయి. మనం సేకరించుకున్న కథను తెలుసుకుందాం!

పురంధర పురం లో ఒక శ్రీమంతుడైన వర్తకునికి నలుగురు కుమారులు ఉన్నారు. ఆ వర్తకుడు మరణిస్తూ సీలు వేసిన నాలుగు పాత్రలను ఆ నలుగురు కొడుకులకు ఇచ్చి, తాను మరణించిన తర్వాత వాటిని తెరవమని చెప్పాడు. ఆ వర్తకుని మరణానంతరం కుమారులు ఆ పాత్రల సీళ్ళను తొలగించి చూశారు. ఒకటవ పాత్రలో మట్టి, రెండవ పాత్రలో బొగ్గులు, మూడవ పాత్రలో ఎముకలు, నాల్గవ పాత్రలో తవుడు ఉన్నాయి. అవి చూసి ఆశ్చర్యపోయిన కుమారులకు ఏమీ బోధపడలేదు. ఏం చేయాలో తెలియలేదు. ఆ కాలంలో ఆ ప్రాంతానికి చక్రవర్తిగా ప్రసిద్ధుడైన విక్రమార్క చక్రవర్తి వద్దకు వెళ్లారు. ఈ విషయాన్ని వివరించారు. విక్రమార్క మహారాజు ఎంత ఆలోచించినా ఫలితం లేకపోయింది. ఆయనకు ఏమీ తెలియలేదు.

ఆ సమయంలో వీరికి సమీప గ్రామంలో ఒక చిన్న వయసు లోనే భర్తను కోల్పోయిన ఒక స్త్రీ ఉండేది. ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు. ఆమె బ్రాహ్మణ స్త్రీ. ఆమె నాగరాజ కుమారుడైన తక్షకుని ద్వారా గర్భం ధరించింది. ఆ విషయం తెలిసి ఆమె ఇద్దరు సోదరులు ఆమెను వదిలి పెట్టి పోయారు. ఆమె కుమారుడు వింత బాలుడు ఎన్నో ఆశ్చర్య చేష్టలను చేసే వాడు. ఆమె తన కుమారునితో కలిసి ఒక కుమ్మరి ఇంటిలో ఆశ్రయం దొరకగా అక్కడే నివసిస్తూ ఉంది. ఆ బాలకుని పేరు శాలివాహనుడు. అతని గురించి తెలిసి వర్తకుని నలుగురు కుమారులు అక్కడకు వచ్చారు. శాలివాహనునికి విషయాన్ని తెలిపారు. శాలివాహనుడు స్థానికంగా గల ఒక రాజు వద్దకు వెళ్లి అక్కడ వీరి సమస్యకు పరిష్కారం తెలిపాడు.

వారి తండ్రి అయిన వర్తకుడు ఆస్తి పంపకాలకు ఈ పాత్రలను వారికి ఇచ్చాడు ఆ విషయాన్ని వారికి శాలివాహనుడు ఈ విధంగా వివరించాడు. పాత్రలో మట్టి వచ్చిన వాడు భూమిని తీసుకోవాలి. పాత్రలో బొగ్గు కలవాడు కలపను తీసుకోవాలి. ఎముకలు గలవాడు ఏనుగులు గుర్రాలు మొదలైన వాటిని తీసుకోవాలి. తవుడు నిండిన పాత్ర వచ్చినవాడు ధాన్యాన్ని పంచుకోవాలి. అని అంతరార్థాన్ని తెలిపాడు. ఆ నలుగురు కుమారులు సంతోషించారు

ఇది తెలిసిన విక్రమార్క మహారాజు శాలివాహనుణ్ణి. తన దగ్గరకు రమ్మని వర్తమానం పంపాడు. కానీ శాలివాహనుడు వెళ్లలేదు. విక్రమార్క చక్రవర్తి కోపించి శాలివాహనుని పైకి

## బాలవిజ్ఞానం




యుద్ధానికి వచ్చాడు. కానీ శక్తిమంతుడైన శాలివాహనుడు సంకోచించ లేదు. మట్టితో బొమ్మలు చేసి. వాటికి ప్రాణం పోసి వీరత్వం తో పోరాడాడు. సమ ఉజ్జీగా సాగే ఆ పోరులో అస్త్రాలు శస్త్రాలు ప్రయోగించుకున్నారు... చివరికి వారిద్దరికీ ఏదో ఒకలాగా రాజీ కుదిరింది. అప్పుడు వింధ్య పర్వతానికి ఉత్తరాన విక్రమార్క చక్రవర్తి దక్షిణ ప్రాంతం మొత్తం శాలివాహనుడు సొంతం చేసుకుని పరిపాలించారట! ఆవిధంగా శాలివాహన చక్రవర్తి కీర్తి నలుదిశలా వ్యాపించింది. శాలివాహన శకం ప్రారంభమైంది. ఈ శాలివాహన శకం ప్రారంభమైనది కూడా చైత్ర శుద్ధ పాడ్యమి అనగా ఉగాది పండగ రోజు అని పరిశోధకులు చెపుతారు.

ఉత్తర భారతంలో విక్రమార్క శకంగా దక్షిణ భారతంలో శాలివాహన శకం అనటం వాడుకలో ఉన్నది. ఈవిధంగా భారత కాల మానాన్ని పరిగణించే వారు

# శ్రీసన్నిధి పదకేళి



ఈ పదకేళిలో సరియైన సమాధానాలు వ్రాసి మాకు పంపడంతో పాటు ఈ పత్రిక లింకు మీ ఫేస్బుక్ లో షేర్ చేసి దానిని మాకు పంపిన, తరువాతి నెల సంచికలో మీ పేరుతో పాటు మీరు పంపే అడ్రసుకు (ఇండియాలో) ప్రత్యక్షంగా ఆ పత్రిక మీకు అందిస్తాము. 15 జనవరి 2022 సంచిక చదవండి సరియైన జవాబులు వ్రాయండి. ఫలితాలు: తరువాత నెల సంచికలో. సరియైన జవాబులు మరియు మీ సోషల్ మీడియాలో పెట్టిన వివరాలు వెబ్ లో ఇచ్చిన వాట్సప్ ద్వారా పంపవలసినది. పత్రిక మీ ఇంటికే రావాలంటే వెబ్ లో వున్న అప్లికేషన్ తప్పనిసరి నింపండి. srisannidhanam.org




## ఆధారాలు నిలువు:

2. ప్రతి మనిషిలో ఎవరిని దర్శించుకోవాలి.......(4).
5. ...............జీవితం గడిపే మార్గం (4)
7. ఋత్విక్ సమీకరణలలో ఏ శిక్షణలు జరిగాయి
8. విష్ణుచిత్తులను ఈ విధంగా కూడా పిలుస్తారు (5)

## ఆధారాలు అడ్డం:

1. పరమాత్మను అంతర్యామిని గుర్తుంచు కొని, నారాయణున్ని శరణు వేడేదే ......... (3)
3. శ్రీమానా విరభూద్భూమౌ............దివాకర: (4)
4. భయం అంటే.........భావం (4)
6. విశాల్ శ్రీవాత్సవ హృదయం ఉల్లాసంగా ................ అంతాపోయి ఉత్తేజితం అయింది (4)
7. యాగశాలలో ఉండేవారిలో ఒకరు (2)
9. దశమి తరువాత తిధి. (4)
10. సూర్యభగవానుని గుర్తుగా రథాల ముగ్గు ఎప్పుడు వేస్తారు. (3)
11. కలిమి-లేములు వీటిని ఈ పదాలు అంటారు (5)
12. కష్టం వచ్చినా, విపత్తు కలిగినా మనోధైర్యాన్ని, ఐక్యతా స్ఫూర్తిని కలిగించే ప్రదేశాలు (5)
13. శ్రీసన్నిధానం ఆవిష్కరణ ఎక్కడ జరిగింది (తిరగబడింది (5)


**రచనలకు ఆహ్వానం**

సాహిత్యాభిమానులకు, పండితులకు మా శ్రీసన్నిధానం పత్రికలో ఆధ్యాత్మిక సంబంధ వ్యాసాలు, దేవాలయ విశేషాలు, కవితలు, పద్యాలు ఇతర రచనలు పంపించదలచిన వారు సంప్రదించండి.

Whatsup no 9502583323

**త్వరలో రాబోయే శీర్షికలు**







ఆధ్యాత్మిక జ్యోతిష్య ధార్మిక సంబంధిత సందేహాలకు ప్రముఖుల సమాధానాలు